మాజీ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

కొల్లాపూర్‌లో కార్యకర్తలతో మాజీ ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్ రూరల్, జనవరి 9 : నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సుడిగాలి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 29, 30, 31న ఈదమ్మతల్లి పునర్‌నిర్మాణ మహోత్సం నిర్వహిస్తామన్నారు. అనంతరం అయ్యప్పస్వామి ఆలయంలో భక్తుల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలో ప్రభాకర్‌శెట్టి తండ్రి ఇటీవలే మృతిచెందాడు. వారి ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జావా యిపల్లిలో నారమ్మ పాముకాటుకు గురై దవాఖానలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, కట్ట శ్రీను, దేవనికుమార్, బిజ్జ వేణు, పసుపుల కృష్ణ, కృష్ణమూర్తి, జంబులయ్య, చాకలి నర్సింహ, రాజేశ్, వెంకటేశ్వర్లు, రాముడు, బాలస్వామి పాల్గొన్నారు.

మాజీసర్పంచ్ మృతికి సంతాపం

సత్యనారాయణరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 9 : మండలంలోని గగ్గలపల్లికి చెందిన మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మరణం చాలా బాధాకరమని, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. కాగా గ్రామానికి చేరుకొని అంత్యక్రియల్లో పాల్గొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

విద్యాభివృద్ధికి ఫాతిమా కృషి ఎనలేనిది

ఫాతిమాషేక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

కల్వకుర్తి రూరల్, జనవరి 9 : పేదవిద్యార్థుల విద్యాభివృద్ధికి తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ కృషి ఎనలేనిదని మైనారిటీ గురుకుల ఆర్ఎల్‌సీ కిరణ్మయి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ఫాతిమాషేక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ రూపారాణి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వాతావరణానికి అనుగుణంగా సాగు చేసుకోవాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

బిజినేపల్లి, జనవరి 9 : రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేసుకుంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాలెం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు సమగ్ర వ్యవసాయంపై శిక్షణ ఇచ్చారు. చిన్న సన్నకారు రైతులు సమగ్ర వ్యవసాయం ప్రారంభించి నష్టపోతే సుస్థిర వైఫల్య ఆదాయం, సమతుల్య వైఫల్య పోషకాహారం పొందవచ్చన్నారు. అనంతరం క్షేత్రస్థాయిలోకి రైతులను తీసుకెళ్లి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వినోద్‌దేశ్‌ముఖ్, శైల, రామకృష్ణ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

జీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

కోడేరు, జనవరి 9 : ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే ఎలా జీవిస్తారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మండిపడ్డారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ హాజరై మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకుంటే వారు వారి కుటుంబాలు ఎలా జీవిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో పంచాయతీ వర్కర్లు రాజమౌళి, మహేశ్, బాలకిష్టయ్య, లక్ష్మయ్య, నిరోజా, బాలమ్మ, ఎల్లమ్మ, చంద్రమ్మ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

కోడేరు జనవరి 9 : మండలంలోని నర్సాయపల్లి, కొండ్రాపోలుపల్లిలో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నేత రఘువర్ధన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. నర్సాయపల్లి మాజీ సర్పంచ్ సత్యనారాయణ రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. కొండ్రాపోలు సింగిల్‌విండో చైర్మన్ రుక్మారెడ్డి తల్లి అనారోగ్యంతో మృతిచెందారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, మాజీసర్పంచ్ శివారెడ్డి తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I,MOHAMMED SHAHEEN S/o MD MAHAMOOD R/o H.No:1-10-79/2/B SHAH SAB GUTTA, MAHABUBNAGAR Town and Dist Mahabubnagar T.G., hereby declare that I have changed my name from MD HUSSAIN(Old Name) to MOHAMMED SHAHEEN S/o MD MAHMOOD (New Name)
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఈవీఎం గోదాంను ఎల్లవేళ లా నిఘా ఉంచాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్‌లో ఈవీఎం గోదాం పరిశీలించి రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్, జనవరి 9 : జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తాలో గల ఈవీఎం గోదాంను గురువారం కలెక్టర్ సంతోష్ సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా, కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్శనలో గుర్తింపుపొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి గోదాంకు వేసిన సీళ్ళను పరిశీలించారు. సీసీ టీవీ ద్వారా అక్కడ భద్రపరిచిన వ్యాలెట్ యూనిట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. అలాగే ఈవీఎం గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు తీరును సమీక్షించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు సంబంధించి అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, భద్రతకు మరింత ప్రాధాన్యతనిచ్చే లక్ష్యంగా సాగిందని కలెక్టర్ తెలిపారు.

అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలి :కలెక్టర్

వంగూరు, జనవరి 9 : మండలంలోని కొండాపల్లిలో జరుగుతున్న అభివృద్ధి పనుల కోసం అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశించారు. మండలంలోని కొండాపల్లిలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. దసరా రోజున సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం, మిల్క్‌బల్క్ కూలింగ్ సెంటర్ పనులను సకాలంలో పూర్తి చేయడంతో పాటు గ్రామంలో చేపట్టే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను వేగంగా పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి రమేశ్, ఆర్డీవో శ్రీను, తాసీల్దార్ మురళీమోహన్, ఈఈ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయలేకే కేటీఆర్‌పై కుట్ర

వంగూరు, జనవరి 9 : ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజలను వేరే సమస్యపై దృష్టి మరల్చందుకే మాజీమంత్రి కేటీఆర్‌పై కుట్ర చేసిందని కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ ఇమేజ్‌ను ప్రపంచస్థాయిలో నిలపాలనే ఉద్దేశంతోనే కేటీఆర్ ఈ-కార్ రేస్ నిర్వహించే సంస్థకు నిధులు విడుదల చేసేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. కానీ విడుదలైన నిధులు కేటీఆర్ ఖాతాలోకి ఏమి రాలేదన్నారు. ఆ అగ్రిమెంట్‌ను రెగ్యులర్‌చేయక కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా చూపో కేటీఆర్‌ను జైలుకు పంపించాలనే ఉద్దేశంతో ఏసీబీచే కేసు రిజిష్టర్ చేయించిందన్నారు. కానీ నిజం గెలిచి కేటీఆర్ ముత్యంలా బయటికి వస్తారన్నారు. వీటి ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నదని ఆయన విమర్శించారు.

పోలీస్‌సేవలపై ప్రజా భిప్రాయ సేకరణకు క్యూ ఆర్ కోడ్

- పోస్టర్లను ఆవిష్కరించిన ఎస్పీ రఘునాథ్

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, జనవరి 9 : తెలంగాణ పోలీసులసేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా డీజీపీ ఏర్పాటు చేసిన క్యూఆర్‌కోడ్ పోస్టర్లను గురువారం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ క్యూర్ కోడ్ పోస్టర్‌ను స్కాన్ చేసి ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ఈ చలాన్, పాస్‌పోర్ట్ ధృవీకరణ వంటి సేవలపై మీ అభిప్రాయాలను తెలుపాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్లు, సర్కిల్, డీఎస్పీ ఆఫీస్‌లలో ఈక్యూర్ కోడ్ అతికించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, టీఏ భరత్, డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఉపేందర్‌రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.15వేలు ఖాతాలో వేయాలి

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కొల్లాపూర్‌రూరల్, జనవరి 9 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో రైతాంగానికి ఎకరాకు రూ.15వేల చెల్లిస్తామని హామీ ఇచ్చి రూ.12వేలకు కుదించడం చాలా అన్యాయమని సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సురేందర్, ఎండీ సలీం, అశోక్, బత్తి నిరాజు, సంజీవ, సాయి, వినోద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

తిమ్మాజిపేట, జనవరి 9 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జీహెచ్‌ఎం సత్యనారాయణశెట్టి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వివేకానంద జయంతి సందర్భంగా గురువారం పాఠశాల విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. అంతకుముందు పోటీలను జీహెచ్‌ఎం సత్యనారాయణశెట్టి ప్రారంభించారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహించారు. ఉదయం నుంచి సాయింత్రం దాకా పోటీలు కొనసాగాయి.

సీపీఎస్ రద్దుకోసం యూటీఎఫ్ పోరాటం

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్రనేత చిన్నయ్య

చారకొండ, జనవరి 9 : నూతన పింఛన్ విధానానం(సీపీఎస్) రద్దుకు యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని యూటీఎఫ్-ఎస్‌డబ్ల్యూఎఫ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ చిన్నయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను జీహెచ్‌ఎం భగవాన్‌రెడ్డి, సంఘం మండల అధ్యక్షుడు మహిపాల్‌నాయక్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డీఈవో, ఎంఈవో పోస్టులను భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగంలో పర్యవేక్షణ విధానాన్ని పెంపొందించాలన్నారు. ఉపాధ్యాయులకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న డీఏ విడుదల చేసి పీఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నేత లింగయ్య, యూటీఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి నారాయణ, గౌరవ అధ్యక్షుడిగా అంజయ్య, యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి రాంబిక్షమయ్య, సంఘం ప్రతినిధులు రామకృష్ణ, మాధవి, కృష్ణయ్య, రవీందర్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, రాజేందర్ గౌడ్, ఉమారాణి, గీత, లలిత, తుల్జ్య, జగదీశ్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికలో అక్షర దోషాలు



తప్పులు ప్రచురణ చేసిన బ్రహ్మోత్సవాల పత్రిక

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలో తప్పుగా ముద్రించిన మాజీసర్పంచ్, ఎంపీటీసీల హోదా

- కార్యనిర్వహణాధికారి నిర్లక్ష్యం

అచ్చంపేట రూరల్, జనవరి9 : సీనియర్ కార్యనిర్వహణాధికారి ఒకే ఆలయంలో దాదాపు 12ఏండ్ల పాటు విధులను నిర్వహిస్తున్నా బ్రహ్మోత్సవాలను నిర్వహించారు. కాగా రాబోవు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక రూపొందించడంలో తప్పులతడకగా రూపొందించారని భక్తులు పెదవి విరుస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఉమా మహేశ్వరాలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి 22 వరకు జరగనుండగా మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు ప్రముఖులకు మీడియాకు అందించేందుకు ఆలయం తరపున ఆహ్వానపత్రికలను పంపిణీ చేయగా అందులో అక్షర దోషాలు దొర్లాయి. మాజీసర్పంచ్, ఎంపీటీసీఅని ముద్రించాల్సి పోయి నిర్లక్ష్యంతో వారి పదవికాలం ముగిసిన కూడా పత్రికల్లో మాత్రం సర్పంచ్, ఎంపీటీసీలు రంగాపూర్, దర్గాతండా అని ముద్రించారు. ఈ విషయమై సదురు ఈవో శ్రీనివాసరావును వివరణ కోరగా ప్రింట్ సరిగా పడలేదని సర్పంచ్, ఎంపీటీసీలంటే ఏమవుతుందని నిర్లక్ష్యంగా పేర్కొన్నారు. సదురు మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారే కావడం గమనార్హం.

అంగవైకల్యాన్ని తొలి దశలోనే గుర్తించాలి

- జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్, జనవరి 9 : అంగవైకల్యాన్ని తొలిదశలోనే గుర్తించాలని జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ దివ్యాంగుల సాధికారత సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అంగవైకల్యాన్ని నివారించవచ్చని, తొలిదశలోనే అంగవైకల్యాన్ని గుర్తించి సరైన చికిత్స చేయడం వల్ల అధిగమించవచ్చన్నారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొన్న వారికి అవగాహన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర శిక్షకుడు రిషికేష్‌దేశ్‌పాండే మాట్లాడుతూ.. గర్భిణిగా ఉన్నప్పుడు, ప్రసవ సమయంలోనూ, అనంతరం కొన్ని జాగ్రత్తలు పరీక్షల, చికిత్సల వల్ల అంగవైకల్యాన్ని నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటబాసు, జిల్లా ఇమ్యూనేజేషన్ అధికారి రవికుమార్, గౌతమ్‌రాజు, అనిల్‌కుమార్, డీపీవో రేణయ్య, వ్యాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, హెచ్ఈవోలు రాజేశ్, నిరంజన్ పాల్గొన్నారు.

కిట్లను అందజేస్తున్న దృశ్యం

మచ్చతెగులును నివారించాలి

లింగాల, జనవరి 9 : వేరుశగ పంటకు తిక్కాకు మచ్చతెగులు ఆశించి నష్టపరుస్తుందని వాటి నివారణకు చర్యలు చేపట్టాలని ఏఈవో భరత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని రాయవరం గ్రామ శివారులో సాగుచేసిన వేరుశగ పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ.. తిక్కాకు ఉధృతి ఎక్కువగా ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. 45 రోజులు దాటిన పంటకు ఊడలు దిగే సమయంలో ఎకరాకు 200 కిలోల జిప్సమ్ చల్లుకుంటే అధిక దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో రైతులు రాములమ్మ, మల్లేశ్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఎరువులపై అవగాహన

అమ్రాబాద్ జనవరి 9 : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్ దుకాణాదారులకు మండల వ్యవసాయాధికారి మహేశ్‌రెడ్డి డీఏపీకి ప్రత్యామ్నాయ ఎరువులపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. డీఏపీ ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకుల దిగుమతులు భారత్‌కి తగ్గిపోవడంతో డీఏపీ ఉత్పత్తి సమస్యగా మారిందని ప్రతి యూనిట్ ఉత్పత్తి ఖర్చు భారీగా పెరగడంతో ప్రత్యామ్నాయ ఎరువులు అవసరమవుతున్నాయని ఆయన సూచించారు. మండలంలో యాసంగిలో వేరుశగ ఉంటుందని వరి, గడ్డి, జొన్నలు, ఆముదం తక్కువ మొత్తంలో సాగవుతున్నాయని రైతులకు తెలిపిన పద్ధతిలో పంట పండించే క్రమంలో డీఏపీ ఎరువు సమస్య వస్తుందని అందుకు ప్రత్యామ్నాయ ఎరువులు అవసరమవుతాయ తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు భార్గవి, రమేశ్ పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు

బిజినేపల్లి, జనవరి 9 : మహిళలు, విద్యార్థినులకు వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని షీటీమ్ ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని మంగనూల్‌లో జిల్లా పరిషత్ పాఠశాలలో షీటీమ్, ఫోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో జాతర్లలో, ఆటోలు, బస్సుల్లో ప్రయాణం చేసేటప్పుడు మహిళలు, బాలికలు వేధింపులకు గురవుతున్నారన్నారు. కాబట్టి వేధింపులకు గురిచేస్తే షీటీమ్‌కు

మాట్లాడుతున్న విజయలక్ష్మి

ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. బాధితులు 100లేదా 712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వరప్రసాద్, వెంకటయ్య, విద్యార్థులు ఉన్నారు.

పుట్‌వేర్ సమస్యలు పరిష్కరించాలి

అచ్చంపేట రూరల్, జనవరి 9 : నియోజకవర్గ పుట్‌వేర్ అసోసియేషన్ సభ్యుల సమస్యలను పరిష్కరించాలని గురువారం సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వంశీకృష్ణను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, ఉపాధ్యక్షుడు అరవింద్, తిరుపతి, వినోదదా మోటర్, నాగు, ఆకుల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు

ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

అభివృద్ధికి పాలకమండలి కృషి చేయాలి

- మంత్రి జూపల్లి కృష్ణారావు

ఉప్పునుంతల, జనవరి 9 : మండలంలోని పురాతన లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి నూతన పాలకమండలి సభ్యులు కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ప్రాంగణంలో ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారావు, సభ్యులు ప్రమాణ స్వీకారానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ నిధుల నుంచి ఆలయ సౌకర్యాల కోసం రూ.25లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. అభివృద్ధి నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, ఆర్డీవో మాధవి, డీఎస్పీ శ్రీనివాసులు, వివిధ ఆలయ కమిటీల చైర్మన్లు మాధవ గౌడ్, రాములు, వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ రజిత, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల బారిన పడొద్దు

సమావేశంలో ప్రతిజ్ఞ చేస్తున్న డీఎస్పీ బుచ్చయ్య

బిజినేపల్లి, జనవరి 9 : యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడొద్దని న్యాబ్ డీఎస్పీ బుచ్చయ్య అన్నారు. గురువారం మండలంలోని పాలెంలో శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వల్ల వచ్చే అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్న వయస్సులో మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య గౌడ్, శ్రీను, నాగరాజు, ఆనంద్‌గౌడ్, పద్మజ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మున్సిపల్‌చైర్మన్

కల్వకుర్తి, జనవరి 9 : మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మరాశిపల్లిలో గోపాల్ కుటుంబాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గోపాల్ భార్య, కూతురు చనిపోయిన విషయం తెలుసుకున్న సత్యం బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. దహన సంస్కారాలకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయనవెంట ప్రశాంత్‌రెడ్డి, సూరి, నివాస్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీరాం పాల్గొన్నారు.

రోడ్డుభద్రతా నియమాలు పాటించాలి

ఆర్టీసీ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంవీఐ

కల్వకుర్తి రూరల్, జనవరి 9 : ఆర్టీసీ బస్‌డ్రైవర్లు బస్సులను నడిపేటప్పుడు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేయాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ సూచించారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్‌డిపోలో డీఎం సుభాషిణి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బస్సు డ్రైవర్లకు నియమాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులతో ప్రతిజ్ఞ వేయించారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది తదితరులు ఉన్నారు.

లక్ష డప్పులు వెయ్యి గొంతుకల ప్రదర్శన

లింగాల, జనవరి 9 : ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బంగారయ్య అన్నారు. గురువారం మండలంలోని వల్లభాపూర్, రాంపూర్, మానాజీపేట గ్రామాలకు కలిపి అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బంగారయ్య మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ధీటైన సమాధానం ఇచ్చేందుకు ఫిబ్ర